**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**ANDHRA PRADESH COMMITTEE**
M.B.BHAVAN, 1-1-60/2,RTC X ROADS, HYDERABAD -20,
☎ 040-27665011, 27665012, Fax: 040- 27601001
E-mail: email@cpimap.org

**ప్రచురణార్థం:** **తేది:11.02.2012**

## జూనియర్ డాక్టర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

గత నెలన్నర రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్ల సమస్యలను తక్షణం పరిష్కరించాలని, రోగులకు వైద్యసదుపాయం కల్పించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

వైద్య కళాశాలు, అనుబంధ ఆసుపత్రుల్లో మౌళిక సదుపాయాల కల్పన, స్టైఫండ్ తదితర సమస్యలపై జూనియర్ డాక్టర్లు ఆందోళనలు చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరాహారదీక్షలకు దిగారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యపూరిత వైఖరిని చేపట్టింది. దీంతో జూడాలు ఆందోళనను ఉధృతం చేయడంతో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం కలిగింది. వివిధ ఆసుపత్రుల్లో రోగులు మరణిస్తున్నట్లు ఈ రోజు వార్తలు వస్తున్నాయి. ఇది చాలా ఆందోళన కల్గించే విషయం. జూడాల సమస్యలను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ రోగుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాట మాడుతున్నది.

ప్రజల ఇబ్బందులను పరిగణన లోకి తీసుకొని ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా వెంటనే జూనియర్ డాక్టర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

**(బి.వి.రాఘవులు)**
రాష్ట్రకార్యదర్శి